తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
22 ఫిబ్రవరి 2024
సంపుటి: 01
సంచిక: 265
పేజీలు: 8
వెల రూ.5.00

Epaper: www.tharangalu.com
Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna



## భారత్-చైనా మధ్య కార్ప్స్ కమాండర్ స్థాయి చర్చలు

**డెస్క్:** వాస్తవాధీన రేఖ వెంట సహా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కొనసాగించేందుకు భారత్, చైనా అంగీకరిం చాయి. ఈ వారంలో జరిగిన అత్యున్నత స్థాయి సైనిక చర్చల్లో ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది. అయితే, చర్చల్లో మూడేన్నరేళ్లుగా కొనసాగుతున్న వివాద పరిష్కారంపై స్పష్టమైన ముగింపును - మిగతా 02లో..

## మేడారంలో మెరుగైన వైద్య సదుపాయాలు



**మేడారం, ములుగు జిల్లా:** మేడారం జాతరకు తరలివస్తున్నా ప్రజలకు ఎటువం టి వైద్య పరమైన ఇబ్బంది లేకుండా వైద్యం అందిస్తున్న వైద్య బృందం జాతరలో మొదటి రోజు అయినా బుధవారం సుమారు వెయ్యి మంది కి పైగా భక్తులకు మాలేరియా, వైరల్ ఫీవర్, పీడ్స్ మొదలైన చికిత్స అందిచడం జరిగింది. పరిస్థితి విషమంగా ఉన్నవారిని ములుగు మెడికల్ కాలేజీ ఆసుపత్రికి పంపిచడం జరుగుతుంది అలాగే వేళలావారిగా 15 మంది వివిధ శాఖలకు సంబంధించిన డాక్టర్లు మరియు 30 మంది సిబ్బంది పనిచేస్తున్నారు అలాగే జాతరలో 33 మొబైల్ హెల్త్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి అని డాక్టర్ - మిగతా 02లో..

## నాకు ఎలాంటి పదవులు వద్దు:నారా భువనేశ్వరి



**అమరావతి:**టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సరదా వ్యాఖ్య చేసి హాట్ టాపిక్‌గా మారారు. నిజాన్ని గెలిపిద్దాం అనే కార్యక్రమంలో భాగంగా ఏపీలోని చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో ఆమె మాట్లాడారు. చంద్రబాబుకు రెస్ట్ ఇచ్చి ఈసారి తాను కుప్పం నుంచి పోటీ చేస్తా. ఎవరికి చంద్రబాబు కావాలో చేతులెత్తాలని కోరగా అందరు చేతులెత్తారు. మరి నేను అనగా మీరు కూడా కావాలని ప్రజలనుంచి సమాదానం రావడంతో ఇక ఆమె అసలు విషయాన్ని వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన తనకు - మిగతా 02లో..




## రాజకీయాలు ఎలా ఉన్నా.. అభివృద్ధి చేశారు

- ముఖ్యమంత్రులు కేసీఆర్, వైఎస్, చంద్రబాబు హైదరాబాద్‌ను డెవలప్ చేశారు
- సీఎం రేవంత్

**తరంగాలు/హైదరాబాద్:**రాజకీయాలు ఎలా ఉన్నా కేసీఆర్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ కంటే ముందున్న ముఖ్యమంత్రులు వైఎస్, చంద్రబాబు కూడా హైదరాబాద్‌ను డెవలప్ చేశారని తెలిపారు. హోటల్ వెస్టిన్‌లో సీఐఐ తెలంగాణ ఆధ్వర్యంలో విద్య, నైపుణ్యాభివృద్ధి - వ్యవస్థాపక అవకాశాలు అంశంపై నిర్వహించిన సమావేశంలో రేవంత్ పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడాలన్నదే తమ విధానం అని రేవంత్ స్పష్టం చేశారు. పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటాం. అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు లేవు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం గత పాలకులు తీసుకున్న మంచి నిర్ణయాలను కొనసాగిస్తాం అని స్పష్టం చేశారు. తెలంగాణలో విద్య, ఉపాధి అవకాశాల కల్పనలో సీఐఐతో కలిసి ముందుకు నడుస్తాం అని సీఎం చెప్పారు. 64 ఐటీఐలను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా రూ.2000 కోట్లతో అభివృద్ధి చేయబోతు న్నాం అని తెలిపారు. స్కిల్లింగ్ - మిగతా 02లో..

# రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా

- రక్తంతోనూ వ్యాపారం
- కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో దారుణాలు
- పేదల ప్రాణాలు లెక్క చేయకుండా డబ్బులే లక్ష్యంగా వ్యాపారం
- పలు బ్లడ్ బ్యాంకుల లైసెన్స్‌లు రద్దు చేసిన డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు





**తరంగాలు/ హైదరాబాద్:** కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో దారుణాలు పెరిగిపోతున్నాయి. పేదల ప్రాణాలు లెక్క చేయకుండా డబ్బులే లక్ష్యంగా మానవత్వాన్ని మరిచి ప్రవర్తిస్తున్నారు. ట్రీట్‌మెంట్ పేరుతో లక్షలకు లక్షలు లాగేస్తున్నారు. తాజాగా రక్తంతోనూ వ్యాపారాలు చేస్తున్నారు. దాతల నుంచి సేకరించిన బ్లడ్, ప్లాస్మాను అమ్ముకుంటున్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ దాడుల్లో ఆ దారుణాలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు శ్రీకర హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, న్యూ లైఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ బ్లడ్ బ్యాంకుల లైసెన్స్‌లను రద్దు చేసినట్లు డ్రగ్ కంట్రోల్ అథారిటీ డీజీ కమలాసన్ రెడ్డి తెలిపారు.

వివరాల్లోకి వెళితే హైదరాబాద్ మూసాపేట్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో హీమో సర్వీస్ పేరిట నడుస్తున్న ఓల్యాబ్‌లో డీసీఏ అధికారులు ఈనెల ప్రారంభంలో దాడులు నిర్వహించారు. డీసీఏ లైసెన్స్ లేకుండా నడిపిస్తున్న ఈ ల్యాబ్ నుంచి రక్తం, ప్లాస్మాను వేరు చేసి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా విక్రయిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. మియాపూర్ మదీనగూడలోని శ్రీకర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, దారుల్‌షిఫాలోని అబిద్ అలీ ఖాన్ లయన్స్ ఐ హాస్పిటల్‌లో ఉన్న న్యూలైఫ్ ఎడ్యుకేషన్ సొసైటీ బ్లడ్ సెంటర్ వాళు డోనర్ల నుంచి రక్తాన్ని సేకరించి, ప్లాస్మాఫెరిసిస్ అనే ప్రక్రియ ద్వారా రక్తం నుంచి ప్లాస్మాను వేరు చేస్తున్నారు. ఆ తర్వాత హీమో సర్వీసెస్‌కు ప్లాస్మాను అమ్ముతుండగా - మిగతా 02లో..



## ఏపీలో పొత్తులపై నెలకొన్న సస్పెన్స్

**తరంగాలు/భీమవరం:** పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటన ఖరారు కావడంతో ఇప్పుడు రాజకీయ చర్చ మొదలైంది. భీమవరంలో పర్యటిస్తున్న పవన్ కల్యాణ్ బుధవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లబోతున్నారు. బీజేపీ ముఖ్యనేత అమిత్ షాతో సీట్ల సర్దుబాటు అంశంపై పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారని తెలుస్తోంది. పవన్ కల్యాణ్ ఢిల్లీ టూర్ ఖరారు కావడంతో.. ఏపీలో పొత్తుల వ్యవహారం ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. బుధవారం భీమవరం పర్యటనకు వచ్చిన పవన్ కళ్యాణ్.. నేరుగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు సీతారామలక్ష్మి ఇంటికి వెళ్లారు. అక్కడ నర్సాపురం పరిధిలోని టీడీపీ ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జ్‌లతో సమావేశమయ్యారు. తాను భీమవరం నుంచి పోటీ చేయబోతున్న విషయాన్ని ఈ సమావేశంలోనే పవన్ కల్యాణ్ వారికి తెలియజేశారు. అరగంటపాటు అక్కడ టీడీపీ నేతలతో సమావేశమైన పవన్ కళ్యాణ్.. అనంతరం భీమవరం టీడీపీ మాజీ ఎమ్మెల్యే రామాంజనేయులు ఇంటికి వెళ్లారు. భీమవరం నుంచి టీడీపీ తరపున సీటు ఆశిస్తున్న రామాంజ నేయులును - మిగతా 02లో..

## హామీల అమలు కోసం ఉద్యమిస్తాం



- ఆరు గ్యారంటీలను ఎప్పటి నుంచి అమల్లోకి తీసుకొస్తారు.?
- ఆ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియదు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

02లో..



## ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో దారుణం

- మార్కులు తక్కువ వచ్చాయని...

02లో..

## గుంటూరు జిల్లాలో దారుణం

- అక్క చెల్లెలను ప్రేమ పేరుతో వేధింపులు
- వేధింపులు తాళలేక చెల్లెలు ఆత్మహత్య
- నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి : ప్రజాసంఘాల డిమాండ్

02లో..



# ఫుల్ ప్రిపేర్డ్‌గా వెళ్తున్న రైతులు

- డ్రోన్లను కూల్చేందుకు పతంగులు సిద్ధం
- టియ్యర్ గ్యాస్‌వ్యాపించకుండా అడ్డుకునేందుకు ఉప్పు ప్యాకెట్లు
- గోనె సంచులు రెడీ చేసుకున్న రైతులు
- కాంక్రీట్ బ్లాక్‌లు, బారికేడ్లు, ఇనుప కంచెలు తొలగించేందుకు జేసీబీలు రెడీ..
- ఢిల్లీ సరిహద్దుల్లో భారీ భద్రత
- కేంద్రం కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులు కేంద్ర ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించారు. ఇవాళ బుధవారం ఉదయం 11 గంటల వరకు.. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఛలో ఢిల్లీ కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుం దని స్పష్టం చేశారు. పంజాబ్-హర్యానా సరిహద్దు అయిన శంభు బోర్డర్ నుంచి ఢిల్లీ వైపు బయల్దేందుకు సిద్ధమయ్యారు రైతులు. ఢిల్లీ దిశగా ట్రాక్టర్లు, ట్రాలీల తోనే బయల్దేరాలని నిర్ణయించారు. ఈసారి పోలీసుల - మిగతా 02లో..



## టీడీపీ, కాంగ్రెస్ పార్టీల్లో ఉండే నేతలకు రాజకీయ మనుగడ ఉండదు

- జగన్‌తో ఉంటేనే రాజకీయ మనుగడ ఉంటుంది
- వైవీ సుబ్బారెడ్డి

02లో..

## మదురై నుంచి కురుక్షేత్రం వరకు బుల్లెట్ యాత్ర

- నరేంద్ర మోదీ మూడోవ సారి ప్రధాన మంత్రి కావడమే లక్ష్యం



**మదురై :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోసం తమిళనాడుకు చెందిన ఓ మహిళ వినూత్న దీక్షకు పూనుకుంది. మదురై నుండి కురుక్షేత్రం వరకు బుల్లెట్ యాత్ర చేపట్టింది. సంకల్పం మాత్రం ఒక్కటే. నరేంద్ర మోదీ మూడోవ సారి భారత ప్రధాన మంత్రి కావడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా ఊరు వాడ ఏకం చేస్తూ ఏకంగా 21 వేల కిలోమీటర్లు ప్రయాణం సాగిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మోదీ వేవ్.. ఇండియన్ పొలిటికల్ డిక్షనరీలో స్థిరపడిపోయిన శిలాక్షరం. 2014లో చాయ్ పే చర్చ దగ్గర మొదలైంది. 2024లో చార్‌సౌ డ్రీమ్ దాకా కొనసాగుతోంది. కేవలం రెండేరెండు ఎంపీ సీట్లతో ఢిల్లీ పీఠానికి గురిపెట్టి, ఆ గురి తప్పకుండా ఉట్టిని - మిగతా 02లో..

## భారత్-చైనా మధ్య కార్ప్స్ కమాండర్ స్థాయి చర్చలు

– మొదటి పేజీ తరువాయి

కనుగొనలేకపోయారు. భారత్-చైనా మధ్య 21వ కార్ప్స్ కమాండర్‌స్థాయి చర్చలు ఈ నెల 13న చుషుల్-మోల్డో బోర్డర్‌లో మీటింగ్ పాయింట్‌లో జరిగినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. సరిహద్దు ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైన్యాలను ఉపసంహరించుకోవడంపై గత పర్యటనల్లో జరిగిన చర్చలు భారత్-చైనా మధ్య సరిహద్దులో శాంతికి ముఖ్యమైన ప్రాతిపదిక అని మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. చర్చల సందర్భంగా ఇరుదేశాలు తమ అభిప్రాయాలను పరస్పరం స్నేహపూర్వకంగా ముందుంచాయని తెలిపింది. మధ్యంతర కాలంలో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కాపాడేందుకు ఇరు పక్షాలు కట్టుబడి ఉన్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## మేడారంలో మెరుగైన వైద్య సదుపాయాలు

– మొదటి పేజీ తరువాయి

మధుసూదన్ తెలిపారు. ఈ సదుపాయం నాలుగు రోజుల పాటు జరగనున్న జాతరలో ఉచిత వైద్యం అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ములుగు బుధవారం రోజున వైద్య శాలలో దాదాపుగా 1000 మందికి పైగా మెరుగైన వైద్యం అందించడం జరిగింది. పరిస్థితి విషమంగా ఉన్నటువంటి వారిని తాడ్వాయి వైద్యశాల లేదా ములుగు వైద్య కళాశాలకు తరలించడం జరుగుతుంది. వివిధ రకాల ఇబ్బందులు, విష జ్వరాలు, పిడ్స్, డయబెటిక్, ఆక్సిడెంట్స్ మరియు దర్శనమార్గంలో నీరసంగా ఉన్నవారికి వైద్య సేవలు అందించడం జరుగుతుంది. డా వాసు ప్రకాష్, డా సతీష్ (అనస్థీషియా), డా శర్మలత, డా భవ్య, డా అతిర (ఈఎన్ టి), డా అరుణ్, డా నిఖిల్ రెడ్డి(పిడియాట్రిక్స్) డా శ్రీకాంత్, డా అనుదిప్ (జనరల్ మెడిసిన్), డా రీతు రాజ్, డా భీమేష్ రెడ్డి, డా పి మనిదీప్ ( జనరల్ సర్జరీ) డా శ్రీకాంత్, డా నిహల్ ( ఆర్థోపెడిక్), డా అనిల్ కుమార్ (కార్డియో స్పెషలిస్ట్) 15 మంది డాక్టర్స్ అలాగే పారామెడికల్ బృందం, 30 మంది షిఫ్ట వారిగా విధంగా 40 నుండి 50 మందిని ఏర్పాటు చేశారు. సమాచార బృందం మరియు ప్రథమ చికిత్సా, మొబైల్ ఎలక్ట్రిక్ వాహనాలు కూడా అందుబాటులో ఉన్నాయని డా మధుసూధన్ తెలిపారు.

## నాకు ఎలాంటి పదవులు వద్దు:నారా భువనేశ్వరి

– మొదటి పేజీ తరువాయి

లేదని, కేవలం సరదా కోసమేనని అన్నారు. నాకు ఎలాంటి పదవులు వద్దని, చంద్రబాబు నన్ను బాగా చూసుకుంటున్నారని తెలిపారు. నా కంపెనీలో చాలా సంతోషంగా ఉన్నానని అన్నారు. ఎప్పుడు సీరియస గా మాట్లాడితే బాగోదని, జోక్‌గా అంటున్నానని, సీరియస్‌గా తీసుకో వద్దని, చంద్రబాబే కుప్పంలో ఉంటారని మరోసారి స్పష్టం చేశారు.

## ఏపీలో పొత్తులపై నెలకొన్న సస్పెన్స్

– మొదటి పేజీ తరువాయి

కలిసి చర్చలు జరపనున్నారు. భీమవరంలో మధ్యాహ్నం 3 గంటలకు జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. భీమవరం నుంచి మరోసారి తాను పోటీ చేసే విషయంపై ఈ మీటింగ్‌లోనే పవన్ కళ్యాణ్ వారికి క్లారిటీ ఇవ్వనున్నారని తెలుస్తోంది. గత ఎన్నికల్లో భీమవరం నుంచి పోటీ చేసి ఓడిన పవన్ కళ్యాణ్.. మళ్లీ ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే అంశంపై సస్పెన్స్ నెలకొంది. ఈ సస్పెన్స్‌కు తెరదించుతూ మరోసారి భీమవరం నుంచి పోటీ చేసే విషయంలో పవన్ కళ్యాణ్ స్పష్టంగా చెప్పడం ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. భీమవరం నుంచి పోటీ చేసే విషయంలో స్పష్టత ఇచ్చిన పవన్ కళ్యాణ్.. తన ఢిల్లీ పర్యటన ద్వారా ఏపీలో పొత్తులపై నెలకొన్న సస్పెన్స్‌కు కూడా తెరదించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలతో సమావేశమైతే.. పొత్తులపై దాదాపుగా ఓ క్లారిటీ వచ్చినట్టే అనే చర్చ జరుగుతోంది.

## హామీల అమలు కోసం ఉద్యమిస్తాం

**తరంగాలు/హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియదు. ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎప్పటి నుంచి అమల్లోకి తీసుకొస్తారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై చేతులెత్తేసిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అయ్యేది కాదు, పొయ్యేది కాదు అన్నట్లుగా ప్రభుత్వం తీరు ఉందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీపై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. ఇచ్చిన హామీ మేరకు గ్యారంటీలను అమలు చేయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం ఉద్యమిస్తామని చెప్పారు.

## ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో దారుణం

**తరంగాలు/ఖమ్మం:** తిరుమలాయపాలెం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో దారుణ ం జరిగింది. పదో తరగతి విద్యార్థులకు తెలుగులో మార్కులు తక్కువగా రావడంతో ఉపాధ్యాయుడు లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ర, డస్టర్‌తో విద్యార్థులను విచక్షణారహితంగా చితకబాదాడు. ఉపాధ్యాయుడు దాడి చేసిన ఘటన విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో వారు గురుకులానికి వచ్చి ఆందోళనకు దిగారు. అంతటితో ఆగకుండా తెలుగు టీచర్ లక్ష్మణ్‌పై దాడి చేశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ గిరిధర్ రెడ్డి హాస్టల్ వద్దకు వెళ్లి ఆందోళన చేస్తున్న తల్లితండ్రులకు నచ్చచెప్పి ఉపాధ్యాయుడిని పోలీస్టేషన్‌కు తరలించారు.

## టీడీపీ, కాంగ్రెస్ పార్టీల్లో ఉండే నేతలకు రాజకీయ మనుగడ ఉండదు

**తరంగాలు/అమరావతి:** సీఎం జగన్‌తో ఉంటేనే ఎవరికైనా రాజకీయ మనుగడ ఉంటుందని రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన ధ్రువీకరణ పత్రం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంఖ్యా బలం లేకపోయినా టీడీపీ పోటీ చేయాలని భావించిందని తెలిపారు. కానీ తమ పార్టీ ఎమ్మెల్యేలంతా జగన్ వెంటే ఉండటంతో ఎన్నిక ఏకగ్రీవవమయిందని పేర్కొన్నారు. టీడీపీని పెద్దల సభలో ఖాళీ చేశాం. మొత్తం స్థానాలను వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. తర్వాత లోక్ సభ, శాసనసభ లో కూడా క్లీన్ స్వీప్ చేస్తాం. మా పార్టీ నుండి వెళ్లిన నేతలు తిరిగివస్తున్నారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల్లో ఉండే నేతలకు రాజకీయ మనుగడ ఉండదు. సీఎం జగన్ వెంటే జనం ఉన్నారని సుబ్బారెడ్డి తెలిపారు.

# రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా

– మొదటి పేజీ తరువాయి

వారు హైదరాబాద్‌తో పాటు విశాఖపట్నం, బెంగళూరు, పూణేలోని పరిశోధన మరియు బయోసైన్స్ సంస్థలకు భారీ లాభానికి విక్రయిస్తున్నారు. దీంతో ఆ రెండు బ్లడ్ బ్యాంకుల్లో సోదాలు చేసి ప్లాస్మా అమ్మకాలకు సంబంధించిన ఆధారాలను అధికారులు స్వాధీనం చేసుకొని నిర్వాహకులకు నోటీసులిచ్చారు. విచారణలో వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ఈ బ్లడ్ బ్యాంకుల లైసెన్స్‌లను తాజాగా రద్దు చేశారు. 2016 నుంచి ఈ దందా జరుగుతోందని ఇప్పటివరకు 6వేల యూనిట్లకు పైగా ప్లాస్మాను హీమో సర్వీస్ సేకరించిందని డీసీఏ విచారణలో వెల్లడైంది. ఒక్కో యూనిట్ ప్లాస్మాను రూ.700కు కొని, రూ.3,800కు అమ్ముతున్నట్టు గుర్తించిన ట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ముఠాతో క్రయ విక్రయాలు జరిపిన ల్యాబ్‌లు, రీసెర్చ్ సంస్థల యాజమాన్యాలపై లీగల్ యాక్ష న్ తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

# ఫుల్ ప్రిపేర్డ్‌గా వెళ్తున్న రైతులు

– మొదటి పేజీ తరువాయి

టియ్యర్ గ్యాసుల ప్రయోగం, పిల్లెట్స్, వాటర్ కెనాన్ల నుంచి తప్పించుకునేందుకు ఫుల్ ప్రిపేర్డ్‌గా వెళ్తున్నారు రైతులు. భాష్పవాయు గోళాల నుంచి రక్షణ కల్పించేందుకు ముఖాలకు అడ్వాన్స్ మాస్కులు, హెల్మెట్లతో పాటు.. ఇనుప షీల్డులతో ముందుకెళ్లేందుకు సన్నద్ధమయ్యారు. డ్రోన్లను కూల్చేందుకు పతంగులు సిద్ధం చేశారు. టియ్యర్ గ్యాస్ వ్యాపించకుండా అడ్డుకునేందుకు ఉప్పు ప్యాకెట్లను, గోనె సంచులు కూడా రెడీ చేసుకున్నారు రైతులు. కాంక్రీట్ బ్లాక్‌లు, బారికేడ్లు, ఇనుప కంచెలు తొలగించేందుకు.. జేసీబీలను రెడీ చేసుకున్నారు. డెడ్‌లైన్ ముగిసిన తర్వాత ఢిల్లీ వైపు తమ ప్రయాణం కొనసాగిస్తామని రైతు నాయకులు స్పష్టం చేశారు. ఇకపై ఏం జరిగినా కేంద్రమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కేంద్రం వెంటనే.. ఒక రోజు పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరపై చట్టాన్ని ఆమోదించాలంటున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు.. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు, గత రైతు ఉద్యమంలో చనిపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు రైతులు. తమని ఎట్టి పరిస్థితుల్లోనూ ఢిల్లీలో అడుగుపెట్టనివ్వ కూడదని కేంద్ర ప్రభుత్వ ఉద్దేశంలా కనిపిస్తోందన్నారు రైతులు. రైతులను ఎక్కడికక్కడ నిర్బంధిస్తున్నారని, హర్యానా కశ్మీర్‌ను తలపిస్తోందన్నారు. తాము పంట పండించే రైతులమని, హింస తమకు అవసరం లేదని,.. శాంతినే కోరుకుంటున్నామని చెప్పారు. చర్చల ద్వారా పరిష్కారం కావాలనుకుంటే ఢిల్లీవైపు తమను అనుమతించాలని కోరుతున్నారు. కేంద్రం తమ డిమాండ్లపై ఒకడుగు ముందుకొస్తే.. రెండు అడుగులు ముందుకు వేసేందుకు తామూ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు రైతు నాయకులు..

**– ఢిల్లీ సరిహద్దుల్లో భారీ భద్రతా ఏర్పాట్లు..**

కాగా.. రైతుల ఛలో ఢిల్లీ కారణంగా సరిహద్దుల్లో టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది. రైతులు దూసుకొచ్చే అవకాశం ఉందని.. ఢిల్లీ సరిహద్దుల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. కాంక్రీట్ బ్లాక్‌లు, బారికేడ్లు, ఇనుప కంచెలు, కంటైనర్ల గోడలతో ఢిల్లీవైపు వచ్చే దారులు మూసివేశారు. ఘాజీపూర్ సరిహద్దు దగ్గర భారీగా బలగాలను మోహరించారు. సింఘు, టిక్రి సరిహద్దులను క్లోజ్ చేశారు. సరిహద్దులో రోడ్లపై పెద్ద సంఖ్యలో పోలీసుల్ని మోహరించారు. వందలాదిగా సిమెంట్ దిమ్మల్ని అడ్డంగా పెట్టేశారు. అటు, రోడ్ల దిగువ నుంచి ట్రాక్టర్లు రాకుండా జేసీబీలతో కందకాలు తవ్వించారు.

# గుంటూరు జిల్లాలో దారుణం

- **అక్క, చెల్లెలను ప్రేమ పేరుతో వేధింపులు**
- **వేధింపులు తాళలేక చెల్లెలు ఆత్మహత్య**
- **నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి :**

**ప్రజాసంఘాల డిమాండ్**

**తరంగాలు/గుంటూరు :** నిర్భయ, దిశ లాంటి కఠిన చట్టాలున్నా.. కొందరు దుర్మార్గులు బాలికలు, మహిళలపై వేధింపులకు పాల్పడుతూనే ఉన్నారు. తాజాగా.. గుంటూరు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓవ్యక్తి అక్కా చెల్లెలను ప్రేమ పేరుతో ఇబ్బందులు పెట్టడంతో మనస్థాపానికి గురైన యువతి ఆత్మహత్యాయత్నం చేసింది. మొదట అక్క వెంట పడ్డాడు. ఇది గమనించిన తల్లిదండ్రులు ఏకంగా ఆ అమ్మాయి చదువే మాన్పించారు. ఆ తర్వాత చెల్లి వెంట పడటం మొదలు పెట్టాడు. అతని వేధింపులు తాళలేక చెల్లెలు ఆత్మహత్యాయత్నం చేసింది. దీంతో అతని ఆగడాలు బయటకొచ్చాయి. దీంతో అందరూ అతన్ని శిక్షించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గుంటూరు జిల్లాలోని ఓ గ్రామంలో వాలంటీర్ గా పనిచేస్తున్న శ్రీకాంత్.. అదే గ్రామానికి చెందిన అక్కా చెల్లెళ్లను ప్రేమ పేరుతో వేధించాడు. చివరకు అతని వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బాలిక పదో తరగతి చదువుతుంది. ఈ క్రమంలోనే శ్రీకాంత్ రెడ్డి ప్రేమించాలంటూ ఆ బాలికను వేధించడం మొదలుపెట్టాడు. పదవ తరగతి పూర్తన తర్వాత ఆ బాలికకు ట్రిపుల్ ఐటిలో సీటు వచ్చింది. కాలేజ్‌కు పంపించారు. ఆ అమ్మాయికి ఫోన్ చేస్తూ వేధించడం మొదలుపెట్టాడు. అయితే శ్రీకాంత్ రెడ్డి వేధిస్తున్న విషయం ఇంట్లో తెలిసింది. ఈ క్రమంలో ఆ బాలికను చదువు మాన్పించి తల్లి తన వెంటనే కూలీ పనులకు తీసుకెళ్తోంది. అంతా సర్దుకుంది అనుకున్న క్రమంలోనే.. శ్రీకాంత్ రెడ్డి ఆ బాలిక చెల్లెలు వెంట పడటం మొదలుపెట్టాడు. చెల్లెలు అదే స్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతుంది. మీ అక్కతో మాట్లాడాలంటూనే.. తనను కూడా ప్రేమిస్తున్నానంటూ ప్రతి రోజూ ఆమె చెల్లి వెంటపడటం.. వేధించడం మొదలు పెట్టాడు. దీంతో ఆ బాలిక వేధింపులు తట్టుకోలేకపోయింది. ఒక వైపు అక్క చదువు మాన్పించడం.. ఈ విషయం తెలిస్తే.. తను చదువు ఆగిపోతుందని.. ఆ బాలిక భయపడింది. ఈ సమయంలోనే శ్రీకాంత్ రెడ్డి విషయం ఇంటిలో చెప్పింది. దీంతో తల్లిదండ్రులు బాలికను మందలించారు. అక్కా చెల్లెలు ఇద్దరూ ఈ విధంగా బాధితులుగా మారడంతో తల్లిదండ్రులు ఆవేదనకు గురయ్యారు. ఇంట్లో ఇటువంటి పరిస్థితులుండటం, తల్లిదండ్రుల్లో ఆందోళన పెరగడంతో మనస్తాపానికి గురైన బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నం చేసింది. ఎలుకల మందు తిన్న తర్వాత వాంతులు అవుతుండటంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు బాలికను నిలదీయడంతో అసలు విషయం చెప్పింది. దీంతో తల్లిదండ్రులు వెంటనే బాలికను నర్సరావుపేటోలని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ఇద్దరిని వేధించిన శ్రీకాంత్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అభివృద్ధి చేసిన బటన్ నొక్కండి

**- రాష్ట్రం కోసం నానా మాటలు పడ్డాను**

**- మాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది**

**- రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎంత దూరమైన వెళ్తాను**

**- పవన్ కళ్యాణ్**



**తరంగాలు/అమరావతి:**రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే జనసేన ఇతర పార్టీలతో పొత్తు కుదుర్చుకుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. టీడీపీ - జనసేనతోపాటు బీజేపీతో పొత్తు కుదుర్చుకునేందుకు తాను ఎన్నో అవమానాలు ఎదుర్కున్నానని పవన్ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ప్రతిపక్ష ఓటు చీలితే సీఎం జగన్ లాభపడతారు. ఇది జరగకుండా ఉండేందుకే పొత్తుకు నిర్ణయించాం. అయితే అది అంత సులభంగా జరగలేదు. పొత్తు కోసం వెళ్లిన నేను జాతీయ నాయకత్వంతో ఎన్ని తిట్లు తిన్నానో నాకు తెలుసు. వాళ్లను ఒప్పించడానికి చాలా కష్టపడ్డాను. అనేక అవమానాలకు గురయ్యాను. స్వలాభం కోసం పొత్తును ఆశించలేదు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎంత దూరమైన వెళ్తాను. అందుకే తిట్టినా భరించాను. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ఉండాలని కోరుకుంటున్నా" అని పవన్ వెల్లడించారు. సీఎం జగన్ అప్పులు చేసి బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని.. రాష్ట్రా న్ని అభివృద్ధి చేసి బటన్ నొక్కాలని జనసేనాని డిమాండ్ చేశారు. టీడీపీ - జనసేన కూటమి అధికార ంలోకి రాగానే అభివృద్ధి చేస్తూ.. సంక్షేమాన్ని కొనసాగి స్తుంది. మాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. కొందరికి భయపడే వ్యక్తిత్వం నాది కాదు. ప్రజారాజ్యం పార్టీకి 18 సీట్లొచ్చినా నిలబెట్టుకోలేక పోయాం. జనసేనకు సీట్లు రాకపోయినా ఏళ్లుగా నిలబెట్టుకుంటూ వస్తున్నాం. నేను గాజువాకతో పాటు మరోచోట పోటీ చేయాలని అనుకుంటున్నాను. భీమవరంలో పోటీ చేయాలని కొందరు ఆహ్వానించారు. ప్రజలకు మాట ఇచ్చే ముందే బాగా ఆలోచిస్తా. మాట ఇచ్చాక ఆరునూరైనా నెరవేర్చేంతవరకు శ్రమిస్తూనే ఉంటాను. జగన్ తనను ఒంటరి వాడిని చేశారని అంటున్నారు. అందరినీ పీడించిన నువ్వు ఒంటరివాడివెలా అవుతావు. వైసీపీకి 50 సీట్లు కూడా కష్టమని కొందరు బెట్టింగ్లు వేస్తున్నారు. మీరు సిద్ధమంటే నేనూ యుద్ధానికి సిద్ధమే.

# మదురై నుంచి కురుక్షేత్రం వరకు బుల్లెట్ యాత్ర

– మొదటి పేజీ తరువాయి

కొట్టిన కమలం పార్టీకి.. గెలుపును ఒక వ్యసనంగా మార్చుకోవడం అనేది అక్కడే మొదలైంది. కానీ.. మూడోసారి విక్టరీ కొట్టడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది భారతీయ జనతా పార్టీ ఈ దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తూ ప్రజల్లోకి వెళ్తోంది. ఈ క్రమంలోనే తమిళనాడుకు చెందిన రాజ్య లక్ష్మి మంద సాహసయాత్రకు శ్రీకారం చుట్టింది. బైక్ పై దేశ యాత్ర చేపట్టింది రాజ్య లక్ష్మి. చీరకట్టుతో బుల్లెట్ బైక్ పై ప్రయాణించి భారతీయ సంస్కృతిని వ్యాప్తి చేస్తూనే, ప్రధాని మోదీ ప్రధాని కావాలని ఆమె లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం తాను వెళ్లే ప్రతి ప్రాంతానికి చీరకట్టులోనే వెళ్లాలని నిర్ణయించుకుంది. ఆమె చేపట్టిన ఈ బైక్ యాత్ర మదురై నుండి కురుక్షేత్రం వరకు సాగనుంది. ఈ యాత్రలో భాగంగా ఖమ్మం చేరుకున్న రాజ్య లక్ష్మికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. 15 రాష్ట్రాల గుండా 21 వేల కిలోమీటర్లు బుల్లెట్ యాత్ర చేస్తున్నట్లు రాజ్యలక్ష్మి తెలిపారు. మిషన్ మోదీ - 2024 పేరుతో రాజ్యలక్ష్మి చేపట్టిన యాత్రలో తమిళనాడుతో పాటు కర్ణాటకకు చెందిన యువకులు పాల్గొన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి 400 సీట్లు రావాలని ఆమె ఆకాంక్షించారు. ఫిబ్రవరి 12 మధురైలో ప్రారంభమైన ఈ యాత్ర 65 రోజుల పాటు సాగుతుంది. ఈ క్రమంలోనే ఖమ్మం చేసుకున్న రాజ్య లక్ష్మి బృందానికి ఘన స్వాగతం లభించింది. 2024 లో కూడా నరేంద్ర మోదీ ప్రధాని కావాలని ఈ యాత్ర చేస్తున్నామని రాజ్యలక్ష్మి తెలిపింది. తమిళనాడు నుండి ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చామని, ఆంధ్ర నుండి ఇప్పుడు తెలంగాణలోకి వచ్చామన్నారు. తెలంగాణలో ఎనిమిది రోజుల పాటు యాత్ర సాగుతుందన్నారు. ఆ తరువాత కర్ణాటక, గోవా, మహారాష్ట్ర మీదుగా ఢిల్లీ చేరుకుంటామన్న రాజ్య లక్ష్మి వెల్లడించారు.

# 550 అమృత్ స్టేషన్లకు రూ.40 వేల కోట్లు

**- రైల్వే వ్యవస్థను ఆధునీకీకరించడానికి నడుం బిగించిన మోదీ సర్కార్**




**ఢిల్లీ:** దేశంలో రైల్వే వ్యవస్థను ఆధునీకీకరించడానికి నడుం బిగించిన మోదీ సర్కార్ అందుకు తగినట్లుగా చకచకా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే వందే భారత్, అమృత్ రైళ్లతో దేశీయ రైల్వే రంగంలో పెను మార్పులు తీసుకొచ్చిన సర్కార్ ఇప్పుడు ఆయా రైల్వే స్టేషన్లను ఆధునికీకరించే పనులను వేగవంతం చేయబోతోంది. రూ.40 వేల కోట్లతో రూఫ్‌టాప్ ప్లాజాలు, సిటీ సెంటర్‌లను అభివృద్ధి చేయడం ద్వారా రైల్వే స్టేషన్‌లలో సౌకర్యాలను మెరుగుపరచడానికి 550 అమృత్ భారత్ స్టేషన్‌లకు ప్రధాని మోదీ ఫిబ్రవరి 26న శంకుస్థాపన చేయనున్నారు . ఇందులో దాదాపు 2 వేల స్టేషన్లలో 1,500 ఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌బ్రిడ్జిలకు ప్రధాని శంకుస్థాపన చేస్తారని అధికారులు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా “2047 - విక్షిత్ భారత్ కి రైల్వే” థీమ్‌పై దేశవ్యాప్తంగా 4 వేల పాఠశాలల్లో ప్రసంగం, వ్యాసం, కవితల పోటీలు నిర్వహిస్తారు. ఇందులో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. దాదాపు నాలుగు లక్షల మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారని.. డివిజనల్ రైల్వే మేనేజర్లు, సీనియర్ రైల్వే అధికారులు 50 వేల మంది విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తారన్నారు. భారత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం బీజేపీ సర్కార్ అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని ప్రారంభించారు. స్టేషన్ యాక్సెస్, సర్క్యులేటింగ్ ఏరియాలు, వెయిటింగ్ హాళ్లు, టాయిలెట్లు, లిఫ్ట్/ఎస్కలేటర్లు, పరిశుభ్రత, ఉచిత వైఫై తదితర సౌకర్యాలను మెరుగుపరచడానికి మాస్టర్ ప్లాన్లు రూపొందించడం, వాటిని అమలు చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. జోనల్ రైల్వేలు, ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఇప్పటివరకు 1,318 స్టేషన్లను ఎంపిక చేశారు.

# వన జాతర...మేడారం

**- మోటె చిరంజీవి, సామాజికవేత్త,విశ్లేషకులు.**






**డెస్క్ :** తెలంగాణ కుంభమేళా అనిపిలవబడే సమ్మక్క - సారక్క జాతర పై చరిత్ర చెప్పిన వివరాల ప్రకారం తన కుటుంబ పెద్ద కోసం ఆ కుటుంబంలోని సభ్యులు ప్రాణాలు అర్పించిన త్యాగం మనకు గోచరిస్తుంది. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ మహాజాతర. కాకతీయ రాజులను ఎదిరించి చరిత్రకెక్కిన సమ్మక్క, సారలమ్మలు గిరిజన వీరవనితలుగా, దేవతలుగా కొలుస్తారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గిరిజనులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొండకోనల్లో కీకారణ్యంలో నిర్వహించుకునే జాతర ఇది. ప్రపంచంలో మరెక్కడా జాతరకు కోటి మంది భక్తజనం హాజరైన దాఖలాలు లేవు. కేవలం సమ్మక్క సారలమ్మ జాతరకు మాత్రమే ఇంత గొప్ప ఆదరణ రావడానికి ప్రధానమైన కారణం భక్తుల అపారమైన నమ్మకం. జాతర జానపదల జీవన స్రవంతిలో సాంస్కృతిక




విలువ. అడవిలో కొలువున్న దేవతల నెలవును చేరి, సంసార బాధల్ని మరిచి తన వారందరితో కలిసి మనసారా పండుగ జరుపుకునే మహెూత్సవం. దీంట్లో యాత్ర, దైవారాధన, నివేదన,పండుగ, అన్నీ ఇమిడి ఉంటాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండే కాక యావత్ భారత దేశంతో పాటు,విదేశీయులను కూడా ఆకర్షించే శక్తి గల జాతరగా పేరుపొందిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రముఖమైంది. ఈ జాతర ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో జరుగుతుంది. ఇది గిరిజనుల ఆవాసమైన అటవీ ప్రాంతం వివిధ రకాలైన జంతువులకు, వృక్ష సంపదకు, ప్రసిద్ధి పొందిన రమణీయ ప్రదేశం ఇది. జాతరలో పాల్గొనడానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలే కాకుండా, ఇరుగు పొరుగు రాష్ట్రాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరవుతారు. పూర్వం ఈ జాతరను కోయలు మాత్రమే జరుపుకునేవారు. సమ్మక్క సారలమ్మలు కోట్లాది మందికి ఇలవేల్పులు. అన్ని కులాల వారు, అన్ని వర్గాల వారిని భక్తజనుల కోరికల నెరవేర్చు దేవతామూర్తులుగా కొలుస్తారు. మాఘ శుద్ధ పూర్ణిమ నాడు జరిగే ఉత్సవం. భవిష్య సమ్మక్క సారలమ్మలను చెరొక సంవత్సరానికి రక్షక దేవతలుగా భావించి, వారి గౌరవార్థం ఒకేసారి ఈ జాతరలో కొలుస్తారు. కాకతీయుల కాలం నాటికి ఇదొక రాజకీయ, ఆర్థిక ప్రాధాన్యతగల ఉత్సవం కావడం వలన కూడా ఈ భారీ ఉత్సవాన్ని రెండేళ్లకు ఒకసారి నిర్వహించే సాంప్రదాయాన్ని పాలకులు నిర్దేశించి ఉంటారు. తెలంగాణాలో జరిగే అతిపెద్ద, విశిష్ట గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర. 900 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ జాతరను 1940 వ సంవత్సరం వరకు చిలుకల గుట్టపై గిరిజనులు మాత్రమే జరుపుకునే వారు. కాని 1940 తర్వాత తెలంగాణ ప్రజలంతా కలిసి ఈ జాతరను జరుపుకుంటున్నారు. ప్రతి ఏటా ఆ జాతరకు తరలి వచ్చే జనం పెరుగుతుండడంతో జాతరను కొండ కింద జరపడం ప్రారంభించారు. అమ్మవార్ల చిహ్నంగా గద్దెలు ఏర్పాటుచేయబడి ఉంటాయి. ఈ గద్దెలపైకి జాతర రోజు అమ్మవార్ల ప్రతిరూపాలుగా ఉన్న కుంకుమ భరిణేలను తీసుకువస్తారు, పూర్తిగా గిరిజన సాంప్రదాయంలో జరిగే ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా మధ్య ప్రదేశ్, చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒడిషా రాష్ట్రాల నుంచి సుమారు కోటికి పైగా భక్త జనం వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారు. దీంతో ఈ జాతరను 1996 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. తదుపరి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మేడారం జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. జాతరను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నప్పటికీని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు జాతీయ పండుగగా గుర్తించాలని కోరిన ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం గుర్తించలేదు. జాతర మొదటి రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకువస్తారు. రెండవ రోజున చిలుకల గుట్టలో కుంకుమభరిణె రూపంలో ఉన్న సమ్మక్కను గద్దెపై ప్రతిష్ఠిస్తారు. దేవతలను గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగి పోతారు. మూడో రోజు అమ్మవార్లు ఇద్దరు గద్దెలపై కొలువు తీరుతారు. నాలుగో రోజు సాయంత్రం దేవతలను యుద్ద స్థానానికి తరలిస్తారు. ఇక పోతే వంశ పారంపర్యంగా వస్తున్న గిరిజనులే ఈ జాతరకు పూజారులు కావడం ఈ జాతర ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు. ఈ జాతరకు గిరిజనులు మాత్రమే కాదు అనేక కులాల వారు, మతాల వారు కూడా ఇక్కడికి వస్తారు. ప్రతి ఏడాది దాదాపుగా కోటి మంది భక్తులకు పైగా ఆ జాతరలో పాల్గొంటారు. అందుకూ ఈ జాతర ఆసియాలోనే అతి పెద్ద జాతరగా పేరుపొందింది. జాతరకు మరికొన్ని రోజులు ఉండగానే మేడారం జాతరకు జనాల తాకిడి ఎక్కువైంది. చాలామంది సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని వారి మొక్కులను చెల్లించుకుంటున్నారు. ప్రభుత్వం కూడా 105 కోట్ల రూపాయలతో ప్రత్యేక చొరవతో అన్ని ఏర్పాట్లను కూడా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసింది. గత మేడారం జాతర మాదిరిగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, రెండు కోట్ల పైచిలుకు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారనే ఉద్దేశంతో బస్సులను ఏర్పాటు చేశారు గతంలో 2800 బస్సులు ఏర్పాటు చేస్తే ఇప్పుడు 6000 బస్సుల వరకు ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఇకా హెలికాప్టర్ సేవలు అందించడం జరుగుతుంది. ఇవే కాకుండా, ఈసారి ఆన్లైన్ ద్వారా కూడా అమ్మవారి బంగారాన్ని సమర్పించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా ఎక్కడ ఉన్నటువంటి వారైనా బంగారాన్ని సమర్పిస్తే అది మేడారం జాతరకు పంపించేటువంటి సేవలను సైతం టి ఎస్ ఆర్ టి సి ద్వారా తీసుకెళ్లడం జరుగుతుంది. ఈ విధంగా దర్శించుకునే టువంటి భక్తుల కోసం త్రాగు నీరు, పబ్లిక్ టాయిలెట్స్, వసతి గదులను సైతం ఏర్పాటు చేశారు. వీఐపీ పాసులను తగ్గించి, భక్తులు ఇబ్బందులు పడకుండా దర్శనం చేసుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## రూ.50లక్షల సీఎస్ఆర్ నిధులతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు



**తరంగాలు/ సిద్ధిపేట :** రూ. 50లక్షల సీఎస్ఆర్ నిధులతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నాం. రాబోయే కాలం మొత్తం కంప్యూటర్ యుగమే కావున విద్యార్థులు వీటిని వినియోగించుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్‌లో బుధవారం కంప్యూటర్ ల్యాబ్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పాఠశాల దినదిన అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో వర్షం వస్తే పెచ్చులు ఉడుతాయని భయంతో ఈ బడిని బంద్ చేసేవారు. కానీ, నేడు కార్పొరేట్ స్కూల్‌ని తలదన్నేలా ఉందన్నారున. త్వరలోనే ఈ పాఠశాలకు ఇన్‌స్ట్రకర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం జీవన విధానంలో భాగమైందని చెప్పారు. జిల్లాలో ఎక్కువ మంది ఆడపిల్లలు చదివే పాఠశాల ఇది . ఈసారి పదో తరగతిలో వందశాతం పలితాలు సాధించాలన్నారు. మీరు నాకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ పదికి పది మార్కులు సాధించడమేనని చెప్పారు. అలాగే నీటిని వృథా చేయవద్దు, అవసరం మేరకే వాడుకోవాలని సూచించారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారులు



**అమరావతి :** ఏపీలోని రెండు జిల్లాలో ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వివరాలకు వెళి తే.. పల్నాడు జిల్లా చిలకలూ రిపేట మండలంలో ఓ రైతు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం గ్రామీణ విద్యుత్ ఏఈ ప్రకాష్ నాయక్‌ను సంప్రదిం చాడు. దీంతో ఏఈ లంచం డిమాండ్ చేయగా రైతు ఏసీబీని ఆశ్రయించాడు. బుధవారం కార్యాలయంలో ఏఈ రూ. 55 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. అదేవిధంగా నెల్లూరు జిల్లా కొండాపురం పోలీస్ స్టేషన్‌పై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. బాధితుడి నుంచి అందిన ఫిర్యాదు మేరకు పోక్సో కేసులో వ్యక్తి నుంచి రూ. 30వేలు లంచం తీసుకున్న ఎస్ఐ ఖాజావలిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# సీఎం జగన్‌కు ఎదురుదెబ్బ



**ఢిల్లీ:** ఎన్జీటీలో ఏపీ సీఎం జగన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై ఎన్జీటీ మండిపడింది. ఏపీలో అక్రమ మైనింగ్‌పై సుప్రీంకోర్టుకు నేడు ఎన్జీటీ నివేదించింది. ఏపీలో అక్రమ మైనింగ్‌పై ఎన్జీటీలో సామాజిక కార్యకర్త దండా నాగేంద్ర పిటిషన్ దాఖలు చేశారు. ఆయన పిటిషన్‌పై విచారించి ఏపీలో ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని గతంలో ఎన్జీటీ ఆదేశించింది. ఏపీలో అక్రమ మైనింగ్‌పై నేడు ఎన్జీటీకి కేంద్ర పర్యావరణ అటవీశాఖ కమిటీ నివేదిక ఇచ్చింది. పర్యావరణ అనుమతులు లేకుండా ఏపీలో ఇంకా భారీగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు నివేదికలో కేంద్ర కమిటి నిర్ధారించింది. ఫోటోలతో పాటు ఇతర సాక్ష్యాధారాలతో నివేదికను కేంద్ర కమిటి ఎన్జీటీకి అందజేసింది. కేంద్ర కమిటి నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని కేంద్ర పర్యావరణ అటవీశాఖకు ఎన్జీటీ ఆదేశాలను జారీ చేసింది. యంత్రాలతో ఇసుక మైనింగ్‌కు అనుమతులు లేనప్పటికీ భారీ యంత్రాలతో భారీగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు నివేదికలో కేంద్ర కమిటి పేర్కొంది. గతంలో ఇసుక అక్రమాలపై జేపీ పవర్ వెంచర్స్ కి 18 కోట్లు తాత్కాలికంగా ఎన్జీటీ జరిమానా విధించింది. మొత్తం ఎన్ని రీచ్‌లలో అక్రమ మైనింగ్ జరుగుతుందో తేల్చాలని కమిటీని కూడా నియమించింది. అక్రమాలు జరిగినట్లు నివేదికలో వెల్లడైతే ప్రతి రీచ్ కి కోటి రూపాయల చొప్పున జరిమానా చెల్లించాలని కూడా ఎన్జీటీ ఆదేశించింది.

**- సుప్రీంలో సవాల్ చేసిన జేపీ పవర్స్..**

ఏపీలో 40 రీచ్‌లలో మ్యానువల్ మైనింగ్‌కి ఈసీ అనుమతులుంటే 500 లకు పైగా రీచ్‌లలో ఈసీ అనుమతులు లేకుండా యంత్రాలతో ఇసుక మైనింగ్ చేస్తున్నట్లు కేంద్ర కమిటీ నివేదికలో బట్టబయలు చేసింది. కేంద్ర కమిటీ నివేదిక ప్రకారం జేపీ పవర్ వెంచర్ కంపెనీ రూ. 500 కోట్లకు పైగా జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ఎన్జీటీ అభిప్రాయపడింది. గతంలో ఎన్జీటీ ఆదేశాలను జేపీ పవర్ వెంచర్స్ సుప్రీంలో సవాలు చేసింది. ఎన్జీటీ విధించిన జరిమానాను నిలిపివేసేందుకు సుప్రీంకోర్టు షరతులు విధించింది. మైనింగ్‌ను వెంటనే నిలిపివేయడమే కాకుండా అసలు ఎంతమేరకు అక్రమ మైనింగ్ జరిగిందో కేంద్ర కమిటి ద్వారా నిగ్గు తేల్చాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతవరకూ ఎన్జీటీ విధించిన జరిమానాపై తాత్కాలికంగా సుప్రీంకోర్టు స్టే విధించింది.

## కేంద్ర మంత్రులతో బస్సు యాత్రలో పాల్గొన్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి:** బిజెపి కృష్ణమ్మ విజయసంకల్పయాత్ర లో భాగంగా నిన్న మక్తల్ నియోజకవర్గం కృష్ణ గ్రామం లో కేంద్ర మత్స్య, పశు సంవర్ధక సహకార శాఖ మంత్రివర్యులు పర్షోత్తం రూపాలా మరియు కేంద్ర మంత్రి ఈశాన్య ప్రాంతం యొక్క పర్యాటక , సంస్కృతి మరియు అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి మహబూబ్నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఎపి జితేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి మరియు బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మరియు తదితరులు

## దళిత క్రైస్తవుల పైన జరిగిన దాడికి నిరసన



**తరంగాలు/సిద్ధిపేట:** సిద్దిపేటలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు సిద్దిపేట జిల్లా పాస్టర్ అసోసియేషన్ నిరసన వ్యక్తం చేశారు. 13 ఫిబ్రవరి 2024 హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న చేవెళ్ల నియోజకవర్గం లోని శంకరంపల్లి మండలం జన్వాడా గ్రామంలో క్రైస్తవ మందిరం పైన మరియు దళిత క్రైస్తవుల పైన అతి దారుణంగా జరిగిన దాడికి నిరసనగా బుధవారం సిద్దిపేటలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు సిద్దిపేట జిల్లా పాస్టర్ అసోసియేషన్ వారు నిరసన తెలుపడం జరిగింది. సిద్దిపేట జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ జన్వాడ గ్రామంలో ఒక చిన్న సమస్య అది గ్రామ అధికారులు కానీ ప్రభుత్వ అధికారులు కానీ కూర్చుని మాట్లాడే పరిస్తిష్కరించాలి. కానీ కొంతమంది మతోన్మాదులు కావాలని ప్రణాళిక ప్రకారం చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని నిస్సాయ స్థితిలో ఉన్న దళితులు మరియు క్రైస్తవుల పైన 200 పైబడి గుంపుగా దాడి దిగారు. నిస్సహయ స్థితిలో ఉన్న క్రైస్తవులు తల దాచుకోవడానికి చర్చిలకు వెళ్లిన వదలకుండా తలుపులు పగలగొట్టి విచక్షణ రహితంగా కర్రలతో ,రాడులతో, బండలతో చిన్న పిల్లలు వృద్దులు స్త్రీలు చివరికి వికలాంగులు అని కూడా చూడకుండా 25 మందిని విపరీతంగా గాయపరిచారు. ఇందులో ముగ్గురు ఇప్పటికి ప్రాణాలతో పోరాడుతూ హాస్పిటల్ లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్యానికి రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఘటన రాజ్యాంగానికి గౌరవ పరీక్ష సంఘటన భారతదేశంలో ఏ కులమైన ఏ మతమైనా అందరూ సమానం ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి సంఘటన పునరు వృతం కాకుండా ప్రభుత్వం యంత్రంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే గాయాల పాలైన వారికి తగిన వైద్యం అందించి విధ్వంసమైన మందిరాన్ని పున నిర్మించాలని దీని కారకులైన దోషులను చట్టపరమైన శిక్షించాలని సిద్దిపేట జిల్లా పాస్టర్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా క్రైస్తవులందరూ ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెండెల సంతోష్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి హనొక్ ,కార్యదర్శి బి .ప్రభాకర్ ,కోశాధికారి కే రాజు, బి .మురళి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతివారికి గుర్తింపు ఉంటుంది

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



**పినపాక/తరంగాలు:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్త ను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు. బుధవారం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభ టికెట్ రేణుకా చౌదరికి, అనిల్ కుమార్ యాదవ్ కి ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మోసం చేయదన్నారు. కానీ పార్టీలు మారిన వారికి పదవులు ఇవ్వటం జరగదని తెలిపారు. రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నికైన రేణుకా చౌదరికి, అనిల్ కుమార్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పినపాక మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా జక్కుల అశోక్ కుమార్



**పినపాక/తరంగాలు:** పినపాక మండలం కార్యదర్శుల సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పంచాయతీ కార్యదర్శిల సంఘం మండల అధ్యక్షులుగా జక్కుల అశోక్ కుమార్ జనరల్ సెక్రటరీగా ఓర్పు కృష్ణమూర్తి ఉపాధ్యక్షులుగా పగిళ్ల సాయి కృష్ణ ట్రెజరర్ గా మల్లాడి ప్రశాంతిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల నూతన అధ్యక్షులు జక్కుల అశోక్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# కష్టం అనుకోకుండా... ఇష్టపడి చదవండి....:సమ్మి గౌడ్

- చదువులో జయిస్తే.... ప్రపంచాన్ని జయించినట్టే..
- చదువుకు పేదరికం అడ్డు కాదు: సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్
- సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్
- కళాశాల విద్యార్థులకు ప్యాడ్ లు రాత కిట్లు పంపిణీ
- ప్రతి విద్యార్థి క్రమశిక్షణను అలవర్చుకోవాలి
- నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి
- పదవ తరగతిలో10/10, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధిస్తే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతి అందజేస్తామన్న సమ్మి గౌడ్
- ఉన్నత లక్ష్యమే ధ్యేయంగా విద్యార్థి చదవాలి: సమ్మిగౌడ్











**తరంగాలు/కేసముద్రం:**కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు,పెన్నులు, పెన్సిల్, షార్ప్నర్, ఎరేజర్ లతో కూడిన కిట్ లను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ అందజేశారు. పాఠశాల ఆవరణలో ఇన్చార్జి ప్రిన్సిపల్ తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి, సమ్మి గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రేయోభిలాషుల చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు 82, ఇంటర్మీడియట్ విద్యార్థులకు 98 పరీక్ష సామాగ్రి కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మంచిగా చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థానం లభిస్తుందని, దేవాలయం లాంటి పాఠశాలలో భగవంతుడి స్వరూపం లాంటి ఉపాధ్యాయుల పాఠాలను శ్రద్ధగా విని, కష్టం అనుకోకుండా ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో చదువుకున్న వారికి మాత్రమే మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు కూడా ఉన్నత స్థాయి చదువుతో మంచి గుర్తింపును సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. ముఖ్యఅతిథి మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సమ్మె గౌడ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పరీక్ష సామాగ్రిని అందజేయడం సంతోషకరమని, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు ప్రభుత్వ పాఠశాలల పట్ల మక్కువ ఎక్కువ అన్నారు. 2011 సంవత్సరంలో బిచ్చ నాయక్ తండ ప్రభుత్వ పాఠశాలలో తేలు కుట్టడం వల్ల అమ్మాయి చనిపోయిన విషయానికి చలించి మళ్లీ అలాంటి ప్రమాదం జరగకుండా ఉండాలని తన స్నేహితులతో కలిసి మండలంలోని 77 ప్రభుత్వ పాఠశాలల్లో పచ్చదనం పరిశుభ్రత పేరుతో శ్రమదానం చేశారని గుర్తు చేశారు. సమాజం పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగిన చిలువేరు సమ్మయ్య గౌడ్ భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వరం లాంటిదని, పాఠశాలలో వసతుల సౌకర్యం లేకున్నా విద్యార్థులు బాధపడవద్దని, స్వార్థం పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహాయంగా ముందుకు వస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సిపిఎం మండల కార్యదర్శి, కేజీకేఎస్ రాష్ట్ర నాయకులు మోడెం వెంకటేశ్వర్లు అన్నారు. ఉన్నదాంట్లో సమాజంలోని నలుగురికి సహాయం చేస్తూ తలలో నాలుకలా, కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దామర కొండ ప్రవీణ్ కుమార్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సామల నరసయ్య, చిలువేరు సాయి గౌడ్, దడ్వాయి సంఘం మండల అధ్యక్షుడు ఎర్రంశెట్టి అశోక్, కల్వల గౌడ సొసైటీ అధ్యక్షుడు ఓరుగంటి వెంకన్న, ఉపాధ్యాయ బృందం శాంతి కిరణ్, మస్లియోద్దీన్, పరుపాటి కిరణ్ రెడ్డి, నబీ, రామకృష్ణ, ఏఎన్ఎం పొన్నం కవిత, ఆశా కార్యకర్త పూజారి పద్మ, ఎదునూరి మహేందర్, కళాధర్, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## "తరంగాలు" క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** "తరంగాలు" దినపత్రిక యాజమాన్యం రూపొందించిన 2024 క్యాలెండర్ ను మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆవిష్కరించారు. బుధవారం తరంగాలు మిర్యాలగూడ ఆర్ సి రిపోర్టర్ రాజశేఖర్ సమక్షంలో తరంగాలు క్యాలెండర్ ను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ అనతి కాలంలోనే తరంగాలు దినపత్రిక ప్రజల మన్ననలు పొందుతుందన్నారు.ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గు తేర్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తరంగాలు ఆర్ సి రిపోర్టర్ జలనీల రాజశేఖర్, ఉబ్బపల్లి మధు, టిఆర్9 రిపోర్టర్ నాగభూషణం, సురేష్ ,యూసఫ్, సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టుల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**తరంగాలు/ భద్రాద్రి కొత్తగూడెం** జిల్లాలో అక్రమ ఇసుక గనులు మరియు ఖనిజాల రవాణా, పొరుగు రాష్ట్రాలు మరియు జిల్లాలో భారీ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు గుర్తించిన జిల్లా జిల్లా కలెక్టర్ ప్రియాంక అల యంత్రాంగం, అక్రమ ఇసుక,కంకర రవాణా- జాయింట్ ఇన్స్పెక్షన్ బృందాలను రెవెన్యూ, పోలీస్, ఆర్టీవో మరియు మైనింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గోదావరి నది మరియు దాని ఉపనదులు జిల్లాలోని వివిధ మండలాల గుండా వెళుతున్నాయి మరియు తాపీపని సమయంలో భారీ ఇసుకను నిల్వలు మరియు ఇప్పుడు జిల్లాలో నాణ్యమైన ఇసుక ఖనిజాలు అందుబాటులో ఉన్నాయి. గోదావరి నది మరియు దాని ఉపనదుల నుండి భారీ మొత్తంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చింది మరియు పొరుగు రాష్ట్ర ఇసుక వాహనాలు మన భూభాగాల గుండా ఎక్కువగా అర్ధరాత్రి వేళల్లో వెళుతున్నట్లు సమాచారం. వార్తా పత్రికలలో ప్రతికూల వార్తలు ప్రతిరోజూ కనిపించడం మరియు అడ్మినిస్ట్రేషన్‌కు నిరంతరాయంగా సందేశాలు అందుకోవడం వంటి సమస్యల కారణంగా ఆమె 17.02.2024న జిల్లా స్థాయి ఇసుక మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులందరితో



ఏర్పాటు చేయడంతోపాటు అక్రమ ఇసుక రవాణాను నిరోధించేందుకు చెక్ పోస్టులు, రెవెన్యూ, పోలీస్, ఆర్టీవో, మైనింగ్ శాఖలతో సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలో ఇసుక తరలింపుపై గట్టి నిఘా పెట్టి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అందువల్ల, కింది ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అక్రమ ఇసుక రవాణా మరియు 24/7 కట్టుదిట్టమైన నిఘాను నిరోధించడానికి సిబ్బందిని రూపొందించారు.

చెక్ పోస్ట్ మరియు మండలం పేరు.
పినపాక మండలానికి ఎక్స్ రోడ్డు, బయ్యారం
దిగులేపల్లి పినపాక మండలం.
అంబేత్కర్ సెంటర్ మణుగూరు
రామానుజవరం మణుగూరు మండలం.
బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర.
భద్రాచలం మండలం బ్రిడ్జి పాయింట్.
దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం.
దుమ్ముగూడెం మండలం తూరుబాక బ్రిడ్జి పాయింట్,
చర్ల మండలం పిఎసిఎస్ సత్యనారాయణపురం దగ్గర
చర్ల మండలం పాత చర్ల పూసుకుప్ప.

ఇసుక, కంకర అక్రమణ రవాణా నివారించుటకు నోడల్ అధికారులుగా రెవెన్యూ డివిజనల్ అధికారి, భద్రాచలం మరియు కొత్తగూడెం పోలీసు, అటవీ, రవాణా, మైనింగ్ అధికారులను నియమించారు. పై చెక్‌పోస్టులను పర్యవేక్షించి, వారానికోసారి అందించాలని ఆమె ఆదేశించారు. అంతేకాకుండా తహశీల్దార్, ఎంవిఐలు, ఎస్‌హెచ్‌ఓలు అండ్ ఎఫ్ఆర్ఓలు అక్రమ ఇసుక బేరింగ్ పాయింట్‌ల వద్ద నిఘా ఉంచాలని, ఏదైనా అక్రమ రవాణా జరిగినట్లు గుర్తించినట్లయితే మైనింగ్ అండ్ వాల్టా చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి జరిమానాలు విధించాలని ఆమె ఆదేశించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ల పై కేసు నమోదు

**పినపాక/తరంగాలు:** ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ



రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడూళ్ల బయ్యారం ఎస్సై వెంకటప్పయ్య హెచ్చరించారు. మంగళవారం పినపాక మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తోలకాలు చేపడుతున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ కార్యాలయానికి అప్పగించినట్లు తెలిపారు. తప్పనిసరిగా ప్రభుత్వ అనుమంతులతో ఇసుక తోలకాలు చేపట్టి తమకు సహకరించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే వారి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలన్నారు.

## నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు గోగు సుధాకర్‌కు ఎస్ సి కార్పొరేషన్‌లో అవకాశం కల్పించాలి

### నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ ( ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు.

**పినపాక/తరంగాలు:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి గత కొన్ని సంవత్సరాలు అవుతున్న తెలంగాణ ప్రభుత్వం నేతకాని కులాన్ని గుర్తించక పోవడం చాలా సిగ్గు చేటుగా ఉంది .ఎస్ సి కులంలో ఒక మాల ,మాదిగ లే లేరు ,ఎస్ సి కులంలో చాలా కులాలు ఉన్నయిా అందులో నేతకాని సమాజం కూడా ఉంది .తెలంగాణ రాష్ట్రం లో కొన్ని లక్షల జనాభా ఉన్న నేతకాని కులాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించక పోవడం చాలా సిగ్గు చేటుగా ఉందని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ మంచేరియల్ జిల్లా అధ్యక్షులు ముడిమడుల శేఖర్ అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మా నేతకాని సమాజాన్ని గుర్తించి మా సమజానికి ఎస్ సి కార్పొరేషన్ లో నామినేటెడ్ పదవి ఇవ్వాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.మాల ,మాధిగలో పాటు మా సమాజాన్ని గుర్తించాలని అన్నారు.మా



సమాజం రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి గోగు సుధాకర్ చాలా సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో పనిచేశారని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి స్పందించి మా నేతకాని సమాజాన్ని గుర్తించి ఎస్ సి కార్పొరేషన్ లో పదవి ఇవ్వాలని అన్నారు.లేని యెడల పెద్ద ఎత్తున్న ఆందోళ కార్యక్రమలు ఎన్ఎస్ఎఫ్ తరపున చేపడుతమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోగు శ్రీను దుర్గం సందీప్ సురేందర్ ప్రసాద్ జిమ్మిడి రాహుల్ డిమాండ్ చేశారు.

# మాదిగల జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** మాదిగలకు పన్నెండు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో, తాజాగా చేపట్టిన మాదిగల జోడో యాత్ర వాల్ పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. పిడమర్తి ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని ఆయన నివాసంలో కలిసి..యాత్ర గురించి వివరించారు. మాదిగల పంతం..కేంద్రంలో బీ జే పీ అంతమని తెలిపారు. కేంద్రం మాదిగలను విస్మరిస్తోందని, మాదిగ జాతిని మేలుకొలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా..మంత్రి పొంగులేటి స్పందిస్తూ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక చైర్మన్ ఒక్కలగడ్డ సోమచంద్రశేఖర్, నరేష్ పాల్గొన్నారు.

# నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** నగరంలో మాజి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు, శుభకార్యాలకు హాజరై ఆశీర్వాదాలు, పరామర్శలు తదితర కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఇటివలే వివాహం జరిగిన ఖమ్మం కార్పొరేటర్ చామకురి వెంకన్న కుమార్తె ప్రశాంతి లక్ష్మణ రావు లను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలిసి నూతన దంపతులను ఆశీర్వదించారు.మమత ఆసుపత్రిలో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న ఏపూరి కృష్ణారావు ని కలిసి పరామర్శించారు. ఖమ్మం గాంధీ చౌక్ లోని వరప్రదాత షిరిడీ సాయిబాబా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని బాబా ఆశీర్వాదం తీసుకున్నారు.

కార్యక్రమంలో కూరాకుల నాగభూషణం, భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్, వేములపల్లి వెంకన్న, కన్నం ప్రసన్న కృష్ణ, శీలంశెట్టి వీరభద్రం, గుత్తా రవి, గౌరోజు వసంత్, బిక్కసాని జస్వంత్, బండారు శ్రీనివాస్, పరమేష్ తదితరులు ఉన్నారు.

# విద్యారంగంలో సంస్కరణలు తేవాల్సిన అవసరం ఉంది

- రాష్ట్ర వ్యవసాయ , సహకార , మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : గత పాలకుల హయాంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ అస్తవ్యస్తమైనదని , అందు కొరకు విద్యారంగంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఉత్తమ సంస్కరణలను తీసుకువచ్చి ప్రభుత్వ బడులను బలోపేతం చేసి పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని వ్యవసాయ , సహకార , మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు . స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పి.ఆర్.టి.యు తెలంగాణ జిల్లా ప్రతినిధులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి త్వరలో జరగబోయే పి.ఆర్.టి.యు అభినందన సభకు ఆహ్వానించారు. దీంట్లో భాగంగా పిఆర్టియు నూతన సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు . అనంతరం కాంట్రాక్ట్ టీచర్లు మరియు స్కావెంజర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి తుమ్మలకు విన్నవించారు.మంత్రి సానుకూలంగా స్పందించి వీలైనంతవరకు తమ సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తాం అన్నారు అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు మట్ట శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి కొమ్మినేని అనిల్ కుమార్ , రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీమతి చావా శ్రీదేవి , జిల్లా నాయకులు పుసులూరి ఉపేందర్ , సామినేని మంగయ్య , ఎస్కే కుదుస్ , కాంట్రాక్ట్ టీచర్ల జిల్లా ప్రతినిధి రమాదేవి , కల్పన మరియు స్కావెంజర్లు పాల్గొన్నారు . మంత్రి వెంట సాధు రమేష్ రెడ్డి ,పిఏ బోడపూడి రంజిత్ తదితరులు ఉన్నారు.

# "తరంగాలు" క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ రాజశేఖర్ రాజు






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** "తరంగాలు" దినపత్రిక యాజమాన్యం రూపొందించిన 2024 క్యాలెండర్ ను మిర్యాలగూడ డిఎస్పీ ఆవిష్కరించారు. బుధవారం తరంగాలు మిర్యాలగూడ ఆర్ సి రిపోర్టర్ రాజశేఖర్ సమక్షంలో డిఎస్పీ కార్యాలయంలో తరంగాలు క్యాలెండర్ ను డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో తరంగాలు దినపత్రిక ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుందన్నారు.భవిష్యత్తులో మరింత మెరుగైన నాణ్యమైన సమాచారం అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలని అన్నారు.ఎవరికి భయపడకుండా నిర్భయంగా ,నిస్సంకోచంగా,వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గుతేల్చాసిన అవసరం పాత్రికేయులు ఉందిన్నారు ఈ కార్యక్రమంలో తరంగాలు ఆర్ సి రిపోర్టర్ జలనీల రాజశేఖర్, టి ఆర్ 9రిపోర్టర్ నల్లగంతుల నాగభూషణం , సృజన పత్రిక కొత్తపల్లి సైదులు, సురేష్, సైదులు, రాము,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి...,షాదీ ముబారక్.. చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**తరంగాలు/కేసముద్రం/** కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమం కేసముద్రం తాసిల్దార్ దామోదర్ ఆధ్వర్యంలో నిర్వహించగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, పాల్గొని కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ , చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం పేద నిరుపేద మహిళలకు ప్రజలకు అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఏం న్యాయం జరగలేదని అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆ ప్రజల కోసమే ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టిన అతి కొద్ది కాలంలోనే ప్రజలకు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు.అతి త్వరలో గృహజ్యోతి పథకంలో 500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, మరియు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుకు సిద్ధంగా ఉన్నామని రానున్న రోజులలో 6 గ్యారంటీలను సంపూర్ణంగా అమలుపరుస్తుందని అన్నారు. తొమ్మిదేళ్లు పాలించిన గులాబీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది తప్ప ఏ ఒక్క పథకం నిజమైన లబ్ధిదారులకు చేరలేదని లబ్ది జరిగిందంటే కేవలం గులాబీ నాయకులకే లబ్ధి చేకూరింది తప్ప ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసపూరితమైన హామీలు ఇచ్చి రెండుసార్లు గద్దెనెక్కి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ ప్రజలకు మొండి చేయి చూపించి పన్నుల భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు నెల నెల జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగులను రోడ్ల పాలు చేసిందని ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కనీసం ఆ కుటుంబాలను ఏ రోజు పరామర్శించలేదని ఆ కుటుంబాలకు భరోసా కల్పించకుండా రోడ్లపాలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాకాకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, మాజీ జెడ్పీటీసీ బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కొట్టం మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ బాలు నయక్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, చిట్ల సంపత్, ఏనమల మహేందర్, బదవత్ సుమన్, ఎండీ నవాజ్, ఎండీ ఆయుబ్ ఖాన్,కమాల్, తౌర్య తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పోలేపల్లి వెంకట్ రెడ్డి, కత్తెరసాల శ్రీనివాస్, కీర్తి సురేందర్, మాసాడి శ్రీనివాస్, వేముల శ్రీనివాసరెడ్డి, కముటం సురేందర్, గుండు గోపాల్, చిట్ల రవి,కనుకుల రాంబాబు, బైరు వెంకన్న, బుర్ర వెంకట్ రెడ్డి, ఎలేందర్,నుకాల వెంకన్న, నేరేటి కొమరయ్య, శ్రీనివాస్,కార్యకర్తలు, మండల నాయకులు,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన : సిఐ నాగార్జున



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** ఈరోజు తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక గోడ పత్రికను ఆవిష్కరించిన మిర్యాలగూడ టూ టౌన్ సిఐ నాగార్జున ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు మానస పుత్రిక లాంటివి అని ప్రజల సంక్షేమం కొరకు ఉపయోగ పడే విధంగా ఉండాలని నిజాన్ని నిర్భయం గా చెప్పే విధంగా పనిచేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో తరంగాలు మిర్యాలగూడ ఆర్సి ఇంచార్జ్ రిపోర్టర్ జలనీల రాజశేఖర్, నల్లగంతుల నాగభూషణం,ఎండీ యూసుప్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు

# కుక్కలు మోపైనై...! పిక్కలు పీకుతానై...!







**తరంగాలు/కేసముద్రం/** కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ పలువురిని గాయపరిచిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది, గ్రామంలో గోపాలమిత్ర లో విధులు నిర్వహించేందుకు బైకుపై వెళ్తున్న కందుకూరి ఉప్పలయ్య ను వెంబడించి మరి కలిసిందని అదేవిధంగా మారేడు రిషి (7) సంవత్సరాల బాలుడిని తీవ్రంగా గాయపరిచిందని, అలాగే మరో బాలుడిని వేదాష్న,(6) సంవత్సరాల బాబుని కరిచిందని, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని గత కొన్ని నెలల క్రితం ఇదే తరహాలో కుక్కలు గ్రామంలో స్వైర విహారం చేస్తూ ప్రజలను కరుస్తూ ఇబ్బందులకు గురి చేస్తుంటే గ్రామస్తులు కొందరు అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అధికారులు మాత్రం ఇప్పటివరకు కుక్కల దాడి నుండి ప్రజలను కాపాడే ప్రయత్నం ఇప్పటివరకు జరగలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల దాడిలో అనేకమంది చిన్నారులు మృతి చెందిన సంఘటనలు మనం నిత్యం వార్త పత్రికలో టీవీలలో చూస్తూనే ఉన్నామని అలాంటి ఘోర సంఘటనలు జరగకముందే కుక్కలను గ్రామము నుండి తరలించే ప్రక్రియ అధికారులు చేపట్టి ప్రజలను ముఖ్యంగా చిన్నారులను కుక్కల బారి నుండి కాపాడాలని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఏసిపిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వినర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు



**తరంగాలు / నర్సంపేట:** నర్సంపేట ఏ సి పి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్ ను నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం నర్సంపేట ఏ సి పి ఆఫీస్ లో ఏ సి పి ని కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వినర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు నేతృత్వంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. నాయకులు వేముల సాంబయ్య,తదితరులు ఉన్నారు.

# మహా వైభవంగా మాతృభాష దినోత్సవం





**తరంగాలు/కేసముద్రం/:** కేసముద్రం మండలం నర్సింహులగూడెం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా మొదట మన తెలుగు భాష వర్ణమాల ను 3 రంగులతో జెండా ఆకారంలో పూల రెక్కలతో తయారు చేసిన పిదప , మాతృ భాష పై ప్లకార్డులు ( మాతృ భాషను రక్షిద్దాం. దేశ భాషలందు తెలుగు లెస్స, భవిష్యత్ తరాలకు అందిద్దాం, భాషను కాలుష్యం చేయకండి,భాషను శుద్ధి చేయండి,మన తెలుగు ప్రపంచ వెలుగు)ప్రదర్శిస్తూ ఆ సరస్వతి అమ్మవారికి పూలమాల సమర్పించిన తర్వాత మన భాష రోజు రోజుకి ఎలా మార్పులు చెందుతుందో వివరిస్తూ అలాగే మాతృభాష యొక్క ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయులు కొడిపాక రమేష్, విద్యార్థులకు వివరించారు. సహ ఉపాధ్యాయుడు పెరుమాండ్ల ప్రభాకర్, తెలుగు పుస్తకాల లోనీ భాషను ఎంతో స్పష్టంగా వున్నదని దానిని మనం చక్కగా నేర్చుకుంటే భాష మీద పట్టు వస్తుందని అలాగే భాష వినడం, మాట్లాడం ద్వారా త్వరగా నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
గురువారం, 22-02-2024

# కరెంట్ షాక్‌తో ఒకరు మృతి.. మరో ముగ్గురికి గాయాలు..

- పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్




**ఖానాపురం / తరంగాలు** ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామం లోని ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో రైతు మృతి చెందడంతో పాటు, మరో ముగ్గురి కి తీవ్ర గాయాలైన సంఘటన ఖానాపురం మండలంలోని బుదరావుపేట లో బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన అనపర్తి సంజీవ కు మెన్ లైన్ కు వచ్చే కరెంట్ తీగ నుంచి విద్యుత్ సరఫరా కావడంతో గమనించుకుండా మొక్క జొన్న చెనులో షాక్ తో మృతి చెందాడు. దీంతో కరెంటు షాకు గురయ్యాడు. ఇది గమనించి కాపాడే ప్రయత్నం చేసిన మృతునితో మరొక ముగ్గురు అనపర్తి మహేష్,ప్రశాంత్, ఉప్పలయ్య ఆరోగ్య పరిస్థితి సైతం కరెంటు షాకుకు గురయ్యారు. నర్సంపేట జిల్లా హాస్పిటల్ కెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ తో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ల పెల్లి రవిందర్ రావు అలాగే ,ప్రమాద వివరాలను శాసనసబ్యులు దొంతి మాధవరెడ్డి కి తెలియ పరచగా సంఘటన తీరుపై విచారం వ్యక్తం చేశారు. వెంటనే ట్రాన్స్కో డి ఈ నర్సంపేట తో మాట్లాడి మృతుడి కుటుంబానికి ప్రభుత్వం పర సహాయం అందేలాగా చర్యలు తీసుకోవాలని క్షతగాత్రులకు మెరుగాయిన వైద్యం అందించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అదేశించినట్టుగా తక్కళ్లపెల్లి రవిందర్ రావు తెలపడం జరిగింది. ఈ క్రమంలో గూడూరు మాజీ జడ్పీటీసీ కోడిదల సంజయ్ కుమార్ బుధరావుపేట ఎంపీటీసీ బిక్కి లింగమ్మ మురళి, మండల ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధు ,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు యస్ కే లాల్ సాహెబ్, మాజీ ఎంపీటీసీ లింగిడి వెంకన్న, బత్తిని సునీల్ చెడుపాక రామస్వామి తదితరులు పాల్గొన్నరు.

## అడవిదేవులపల్లి యువత ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి** అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ మహిషాసురమర్ధిని మొదటి వార్షికోత్సవం సందర్భంగా అడవిదేవులపల్లి యువత ఆధ్వర్యంలో కబ్బడి పోటీలను నిర్వహించడం జరిగింది. అట్టి కార్యక్రమానికి ప్రారభించిన బాలు నాయక్,బండి నర్సింహ నాయుడు,కొర్ర అశోక్ నాయక్,పాశం లక్ష్మయ్య,వెంకటేశ్వర్లు,మర్రి రమేశ్ తదితరులు.

## రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం



**తరంగాలు /సంగెం :** వరంగల్ జిల్లా. గీసుకొండ ఈరోజు కొమ్మాల గ్రామంలో ఈర్ల. సరోజన గుండె నొప్పితో మంచాన పడగా మరియు గాదం ఉప్పలక్క మొన్న సోమవారం చనిపోయిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రజా సేవకులు ఆపదలో అన్నా అంటే నేనున్నా అని అల్లం బాలకిషోర్ రెడ్డి ఒక్కొక్కరికి 5000 ల చొప్పున రెండు కుటుంబాలకు 10.000 ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఇట్టి సహాయాన్ని అల్లం మర్రెడ్డి గీసుకొండ మండల కాంగ్రెస్ నాయకులు అందించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపెల్లి. శ్రీనివాస్ మరియు జిల్లా నాయకులు సాయిలి. ప్రభాకర్ మహిళ అధ్యక్షురాలు జక్కుల సరిత మాదాసి రాంబాబు కందికొండ రాజకుమార్ బాబురావు కొమ్మాల గ్రామ కమిటీ. అధ్యక్షులు ఈర్ల. ప్రవీణ్ సీనియర్ నాయకులు బట్ట మేకల. రాజయ్య సాయిలి. నరేందర్ టి మల్లయ్య సురేష్ రాజు ఎం. అశోక్ శ్రీధర్ రహీం కుమార్ నవీన్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజారక్షణలో పోలీసుల పాత్ర చాల కీలకమైంది

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రజారక్షణలో పోలీసుల పాత్ర చాల కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల తొమ్మిది నెలల పోలీస్ శిక్షణలో భాగంగా బుధవారం రామగుండం, వికారాబాద్,నారయణపేట్ జిల్లాల నుండి ఖమ్మం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రానికి చేరుకున్న193 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసు యూనిఫాం సమాజంపై జవాబుదారీతనం పెంచుతుందన్నారు. శిక్షణ ఆనంతరం రోజువారీ సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం క్షేత్రస్థాయిలో విధినిర్వహణ చేయాల్సి భాద్యత ఉంటుందన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న మీరందరూ. సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావలని అన్నారు. నేరాల నియంత్రణ ,టెక్నాలజీ వినియోగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు వుందని అన్నారు. అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్క ట్రైనీ కానిస్టేబుల్ గుర్తుంచుకోవాలన్నారు.

శిక్షణ కాలంలో ఇండోర్, అవుట్ డోర్ అన్ని అంశాలను క్రమపద్ధతిలో నేర్చుకొని తొమ్మిది నెలల శిక్షణను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం వున్న పోలీస్ శాఖలో చేరిన సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. ప్రజల ఆత్మగౌరవం భగం కలగకుండా సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలతో మంచి నడవడిక అలవాటు చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ కేంద్రంలో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు, నైపుణ్యత కలిగిన ఫాకల్టీ మంచి శిక్షణ అందించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్ , ఎస్ బి ఏసీపీ ప్రసన్న కుమార్ , యెఓ అక్తరూనీసాబేగం, ఆర్ ఐ లు తిరుపతి, కామరాజు, శ్రీశైలం, అప్పలనాయుడు, సిఐలు అంజలి, వెంకన్న, ఉదయకుమర్ పాల్గొన్నారు.






# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ తొలి వార్షికోత్సవానికి బిఆర్ఎస్ నాయకులు అమిత్ రెడ్డి





**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ తొలి వార్షికోత్సవానికి బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సాల్వది ధనిష్ఠ - సుశీల, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి , సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు దస్రునాయక్, మండల మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మాడ్గుల యాదయ్య, మండల యువజన అధ్యక్షులు తులసీరామ్, నెహ్రూ, పాండు నాయక్, గురు నాయక్, నరేష్ గౌడ్, మధు గౌడ్ పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలి

- పోలీస్ కొలువు సాధించినందుకు గర్వపడాలి
- జిల్లా ఎస్పి చందాన దీప్తి ఐపియస్...

**తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి:** జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో నూతనంగా ఎంపికైన ట్రైనీ కానిస్టేబుల్స్ కు 9 నెలల శిక్షణ నిమిత్తం సంగారెడ్డి,కామారెడ్డి, వికారాబాద్ జిల్లాల నుండి వచ్చిన ఏఆర్ విభాగానికి చెందిన 203 మంది పురుష అభ్యర్థుల శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ట్రైనీ కానిస్టేబుళ్ళకు ముందుగా అభినందనలు తెలిపి మాట్లాడుతూ వేలాది మంది అభ్యర్థులతో పోటీపడి తుది పరీక్షలో అర్హత సాధించి ఎంపికై శిక్షణ కోసం పోలీస్ శిక్షణా కేంద్రానికి వచ్చి తొమ్మిది నెలలు పాటు క్రమశిక్షణతో వ్యహరిస్తూ శిక్షణ సమయంలో ఇండోర్ మరియు ఔట్ డోర్ లలో శిక్షకుడు తెలిపే ప్రతి అంశాలపై పట్టు సాధిస్తూ తొమ్మిది నెలలు పూర్తి చేసుకొని ముందుకు సాగాలని అన్నారు. పోలీస్ శాఖలో సమాజంలో ప్రజా సేవ చేయుటకు మంచి అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజా సేవ చేస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని అన్నారు. ఈ తోమ్మిది నెలల పాటు కోనసాగే ఈ శిక్షణ విజయవంతంగా పూర్తికొని అప్పగించిన విధుల్లో రాణిస్తూ ముందు ముందు ఉన్నత స్థాయిలకు వెళ్తూ పోలీస్ శాఖకు మీ కుటుంబ సభ్యులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమములో డిటిసి ప్రిన్సపాల్ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, వైస్ ప్రిన్సపాల్ డిఎస్పీ విఠల్ రెడ్డి, యస్.బి డీఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ, సిఐలు గోపి,సత్యనారాయణ, కొండల్ రెడ్డి,కరుణాకర్, ఆర్ఐలు హరిబాబు,సూరప్ప నాయుడు, యస్.ఐలు మరియు ఆవుట్ డోర్, ఇన్‌డోర్ సిబ్బంది పాల్గోన్నారు.



